ఆఖరి టీ20కి భారత జట్టులో భారీ మార్పులు




మానేరు జనత ®

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

11.7.2026 శనివారం Saturday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 75 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా జనం కోసం జనతా..

ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



# 2029 ఎన్నికల్లో మళ్లీ మేమే..

## ఈసారి 117 సీట్లు..

### పునర్విభజన తర్వాతే అసెంబ్లీ ఎన్నికలు

- అసెంబ్లీ సీట్లు 182కు, లోక్ సభ 26కు పెరుగుతాయి
- 2029 మే, జూన్ నెలల్లో ఎన్నికలు
- రాష్ట్రంలో 20 లోక్ సభ సీట్లు గెలుచుకుంటాం
- కల్వకుంట్ల కౌరవ వంశాన్ని పాతాళంలోకి తొక్కుతాం
- బీజేపీతో హరీశ్ చీకటి బేరాలు సాగుతున్నాయ్
- కాదంటే రాముడి మీద, మామ మీద ఒట్టెయ్
- రైతుల కోసం నెలకు 5,525 కోట్లు ఖర్చు పెడుతున్నాం
- 5 లక్షల మందితో ఖమ్మంలో రాహుల్ సభ
- రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు



**జనతా న్యూస్, ఖమ్మం :** తెలంగాణ శాసనసభ ఎన్నికలు అందరూ అనుకుంటున్నట్లు 2028లో కాకుండా 2029 మే, జూన్ నెలల్లో జరగబో తున్నాయని ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి అన్నారు. నియోజకవర్గాల పునర్వి భజన తర్వాతే ఎన్నికలు జరుగుతాయని, ఆ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెసే మరోసారి అధికా రంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు. ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కార్... ఇదే వచ్చే ఎన్ని కల్లో పార్టీ నినాదమని, కార్యకర్తలంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింత కాని మండలం

మిగతా 2 లో

## గతంలో రైతు బంధు కోసం తిప్పించుకున్నారు

- రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు
- పండించిన ప్రతి గింజను కొంటున్నాం
- రైతు ఆశీర్వాద సభలో డిప్యూటీ సిఎం భట్టి

# గురుదక్షిణ కోసమే ఏపీకి మన జలాలు ధారాదత్తం!

- నీళ్లు ఎత్తిపోయలేక అబద్ధాలతో కవర్ చేయడం హీనమైన చర్య
- రికార్డు స్థాయిలో 28లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడే బరాజ్ చెక్కుచెదరలే
- ఇప్పుడు లక్ష క్యూసెక్కులకే ఏదో జరిగిపోతుందని భ్రమలెందుకు?
- గోదావరిలో వరద లేకుంటే పట్టిసీమ మోటర్లు ఎలా నడుస్తున్నయ్?
- సీఎం రేవంత్ చేతగానితనంతో కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు
- రాజకీయ కక్షతో కాళేశ్వరం నీళ్లివ్వకుండా రైతులకు ద్రోహం
- వెంటనే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేయాలి .. రిజర్వాయర్లు నింపాలి
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్


03

'కండ్లముందే 60 టీఎంసీల నీళ్లు తరలిపోతున్నా సీఎం రేవంత్‌రెడ్డి చేతులు ముడుచుకొని కూర్చున్నారు.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే తెలంగాణ జలాలను ఏపీకి వదిలేస్తున్నారా? గోదావరిలో పుష్కలంగా జలాలు అందుబాటులో ఉన్నా, రాజకీయ కక్షతో మోటర్లు ఆన్ చేయకుండా రైతాంగానికి ద్రోహం చేస్తున్నారు. రేవంత్ వైఖరి తెలంగాణకు శాపంగా, ఆంధ్రాకు వరంగా మారింది' మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సకలం చెరువు శిఖంలో ఫాతిమా కాలేజీ

- హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు
- ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది
- ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు

03



# టిఆర్ఎస్‌ను గెలిపిస్తే.. అక్క రాజ్యం చూపిస్తా


03


- తమ ప్రభుత్వంలో రైతుకు కుర్చీ వేసి గౌరవిస్తాం
- మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్కటిస్తాం
- గిరిజనుల సమస్యలై ఢిల్లీ దాకా కొట్లాడుతాం
- పాంచజన్యంతో ముందుకు వెళతామన్న కవితక్క

ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తానని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు.

## కూకట్‌పల్లి ముత్తూట్‌లో భారీ మోసం

- ఖాతాదారుల బంగారానికి రెక్కలు
- పక్కదారి పట్టించిన మేనేజర్ ప్రియాంక రెడ్డి
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

02



## ఇరాన్‌పై అమెరికా మిస్సైల్ దాడులు

అణు కేంద్రం వద్ద పేలిన భవనం

.. వివరాలు 3లో

## కరూర్ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

విజయ్ ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు

.. వివరాలు 3లో

# నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?


02

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్
- కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
- బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి

మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు

- ప్రాజెక్ట్ పునరుద్ధరణపై కావాలనే జాప్యం
- నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపీ ఈటెల

03



# నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

**హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్**

**కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి**

**బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి**

**హైదరాబాద్,జూలై10 :** మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెల సమయంలో ఏం చేస్తారని అన్నారు.హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్ట్ కుంగింది.. దాని గురించి ఏం చెప్పారు. పదేళ్ళ మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండటం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ - ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

# కూకట్‌పల్లి ముత్తూట్‌లో భారీ మోసం

**పక్కదారి పట్టించిన మేనేజర్ ప్రియాంక రెడ్డి**

**రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

**హైదరాబాద్,జూలై10 :** హైదరాబాద్ కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ ప్రియాంకరెడ్డి వినియోగదారుల బంగారాన్ని మరో సంస్థలో తాకట్టుపెట్టారు. తద్వారా కోట్ల రూపాయలు దారి మళ్లించినట్లు సమాచారం. ఈ మోసానికి పాల్పడ్డట్లు గుర్తించడంతో వ్యవహారం బయటపడింది. తాకట్టుపెట్టిన బంగారం ఇప్పించాలని పలువురు వినియోగదారులు ప్రియాంకను నిలదీశారు. ఆమె పొంతనలేని సమాధానాలు చెప్పడంతో భారీ మోసం బయటపడింది. ఈ ఘటనపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో వినియోగదారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెందిన ప్రియాంకరెడ్డి.. కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ముత్తూట్‌లో బంగారం డిపాజిట్ చేస్తే రూ.1.40 వడ్డీకి రుణాలు ఇస్తుంటారు. ప్రియాంక మాత్రం 50 పైసలకే ఇస్తానని నమ్మబలికి వినియోగదారులను బురిడీ కొట్టించింది. ఆ వడ్డీ ముత్తూట్‌కు కాకుండా సొంత ఖాతాకు జమచేయించుకునేది. తీసుకున్న రుణంపై టాపప్ ఇప్పిస్తానంటూ ఓటీపీలు చెప్పించుకుని మరో మోసానికి తెరలేపింది. టాపప్ ద్వారా వచ్చే డబ్బును వినియోగదారులకు చేరకుండా తన ఖాతాలోకి మళ్లించుకునేది. ఈ క్రమంలో తనతో పాటు ముత్తూట్‌లో పనిచేసేవారితో పక్కనే మరో ఫైనాన్స్ సంస్థ ప్రారంభించింది. ముత్తూట్ వినియోగదారులకు తెలియకుండానే డిపాజిట్ చేసిన బంగారు ఆభరణాలను ఆ సంస్థలో డిపాజిట్ చేయించేది. అనంతరం ఇతర సంస్థలకు అధిక వడ్డీలకు ఇస్తూ సొమ్ము చేసుకునేది. ఓ వృద్ధుడు తాను తీసుకున్న రుణం తీర్చి బంగారు ఆభరణాలు తీసుకునేందుకు గురువారం సంస్థ వద్దకు వచ్చారు. రుణం చెల్లించిన తర్వాత ఎంతకీ ఆభరణాలు ఇవ్వకపోవడంతో ఆయన ప్రియాంకరెడ్డిని నిలదీశారు. గమనించిన కొందరు వినియోగదారులు కూడా మేనేజర్‌ను ప్రశ్నించారు. చివరికి మోసపోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామని ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆడిట్ చేయిస్తే ఎంత మోసం జరిగిందో తెలిసే అవకాశం ఉందన్నారు.

# గచ్చిబౌలిలో వాటర్ ట్యాంకర్ బీభత్సం

**టూవీలర్‌ను ఢీకొనడంతో యువతి మృతి**

**హైదరాబాద్, జూలై10 :** హైదరాబాద్ గచ్చిబౌలిలో వాటర్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. అదుపు తప్పి రోడ్డుపై వెళ్తున్న యువతులను ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం జరిగింది. హాస్టల్ లో ఉంటూ ప్రైవేట్ జాబ్స్ చేస్తున్న యువతులలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలి ఫ్లై ఓవర్ వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది . వాటర్ ట్యాంకర్ అదుపుతప్పి యాక్టివాపై వెళ్తున్న యువతులపైకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో గచ్చిబౌలిలోని హాస్టల్ లో ఉంటూ సేల్స్ గర్ల్ గా పనిచేస్తున్న మల్లం భవాని(23) ఘటనాస్థలిలోనే చనిపోయింది. ఆమె స్నేహితురాలు సుభాషిని (30) తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. భవాని, ఆమె స్నేహితురులా సుభాషిని అంజయ్య నగర్ లోని హాస్టల్ లో ఉంటున్నారు. గచ్చిబౌలి ట్రిబుల్ ఐటీ నుండి అంజయ్య నగర్ కు యాక్టీవ పై వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. వీరు ప్రయాణిస్తున్న యాక్టివా స్కూటీని వెనక నుంచి వేగంగా వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన మల్లం భవాని అక్కడికక్కడే మృతి చెందగా సుభాషినికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. భవాని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంక్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాద ఘటనలో మరో ఇద్దరు కూలీల మృతి

**రాజన్న సిరిసిల్ల,జూలై10 :** వేములవాడ మండలం అనుపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో ఇద్దరు మృతిచెందారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అర్చన, రంజీ ప్రభాకర్ అనే ఇద్దరు కూలీలు మరణించారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య మూడుకు చేరింది. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా పూణెలి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం ఇటీవల తెలంగాణకు వచ్చారు. కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలంలోని జెగ్గారావుపల్లె వద్ద కొదురుపాకకు చెందిన కాంట్రాక్టర్ ద్వారా ఇక్కడ వరినాట్లకు కూలీలుగా వెళ్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం నాడు తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో వరి నాట్లు వేసేందుకు 17 మంది మహిళలు, ఆరుగురు పురుషులు వెళ్లారు. నాట్లు ముగించుకుని సాయంత్రం డ్రైవర్‌తో సహా మొత్తం 24 మంది టాటా ఏస్ వాహనంలో తిరుగు ప్రయాణవ-ంయ్యారు. వారు అనుపురం వద్దకు చేరుకోగానే వెనుక నుంచి ఆర్టీసీ అ÷-దదె వాహనం ఢీకొట్టింది. దీంతో ఆటో దాదాపు పది అడుగుల దూరంలోకి ఎగిరిపడి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న వాసుదేవ్ (35) కూలీ అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవర్‌తో పాటు 23 మందదికి తీవ్ర గాయాలయ్యాయయి. వారిని హుటాహుటిన వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఇందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉండగా.. అర్చన, రంజీ ప్రభాకర్ అనే ఇద్దరిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు.

# 2029 ఎన్నికల్లో మళ్లీ మేమే

మొదటి పేజీ తరువాయి

జగన్నాధపురంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. పునర్విభజన తర్వాత లోక్సభ సీట్లు 17 నుంచి 26కు, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు పెరుగుతాయని చెప్పారు. కాంగ్రెస్ 117 సీట్లలో గెలిచి తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుంటుందని అన్నారు. లోకసభలోనూ 20 సీట్లు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దీన్ని సాధించడం కోసం రోజుకు 18 గంటలు మంత్రులంతా పని చేస్తామని, కార్యకర్తలు కూడా ఇదే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కల్వకుంట్ల కౌరవ వంశాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి తప్పించి, పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించొద్దని కోరారు. 2023లో ఖమ్మంలో రాహుల్ సభ తర్వాత గాంధీభవన్లో తనను కలిసిన జర్నలిస్టులకు కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని చెప్పానన్నారు. ఉప ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాని కాంగ్రెస్ అధికారంలోకి ఏం వస్తుందని వారు ప్రశ్నించగా, తను కాంగ్రెస్ సాధించే సీట్లు చిటీపై రాసి, సీల్డ్ కవర్లో పెటుకోండి, డిసెంబర్లో తెరవండని చెప్పానని గుర్తు చేసుకు న్నారు. కాంగ్రెస్ 65, సీపీఐ 1, బీజేపీ 8-9, ఎంఐఎం 6-7 గెలుస్తాయనీ మిగిలినవి మాత్రమే కేసీఆర్ భజన పరులు గెలుస్తారని నాడు చెప్పానని, డిసెంబరు 2023 ఫలితాలు అదే విధంగా వచ్చాయని చెప్పారు. మోదీ కుయుక్తులతో డీలిమిటేషన్ బిల్లును ఆమోదిం చుకొనే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయని. అనంతర పరిణామాలకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్కు గుండు సున్నా వస్తుందని చేవెళ్ల వేదికగా చెప్పానని, అదే జరి గిందని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో 2/3 పంచా యతీలు, మున్సిపల్ ఎన్నికల్లో 85-90 శాతం గెలుస్తా మని చెప్పి, నిలబెట్టుకున్నామని ప్రస్తావించారు. వరుస విజయాలతో పాపాల బైరవుడిని ఫ్రాంహౌస్లో బంధించామని, పశుపతికి విముక్తి లేదని వ్యాఖ్యానిం చారు. నాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అంటే నేడు ఉత్తమ్, భట్టి, తుమ్మల కలిసి వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇచ్చారని. చివరి గింజ వరకు కొన్నారని చెప్పారు. ఆరు నూరైనా రైతు భరోసా నిధులివ్వాలని తుమ్మల పట్టుబట్టి భటితో నిధులు వేయించుకున్నారని అన్నారు. పోయిన సంవత్సరం లాగానే ఈ జూన్లో కూడా 9 వేల కోట్లు 9 రోజుల్లో రైతు భరోసా రంద వేశామన్నారు. రైతు బీమా, రుణమాఫీ, గిట్టుబాటు ధర, ఉచిత కరెంటు, పంట నష్టం వరిహారం సహా రైతులకు 30 నెలల్లో 1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్ర ప్రభు ప్రభుత్వం తమదేనని చెప్పారు. గత ప్రభుత్వం రైతుల కోసం నెలకు రూ.2500 కోట్లు ఖర్చు పెడితే తమ ప్రభుత్వం నెలకు 5,525 కోట్లు చొప్పున ఖర్చు పెట్టిందన్నారు. 25 లక్షల మంది రైతులకు 25 వేల కోట్ల వరకు రుణం మాఫీ చేశామని వివరించారు. ఉచిత కరెంటు కోసం రూ.30 వేల కోట్లను చెల్లించామని చెప్పారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదన్నారని, కల్వకుంట్ల కుటుంబం వైరును పట్టుకుంటే కాకిలా మాడిపోతారని వ్యాఖ్యా నించారు. కేసీఆర్ ఇంట్లోనే పోటీ ఉందని, బావబామ్మ ర్దులకు ఒకరిమీద ఒకరికి నమ్మకం లేదని ఎద్దేవా చేశారు. చెరో గుంపు మెయింటెయిన్ చేస్తు న్నారన్నారు. ఒక గుంపు నాయకుడు మేడిగడ్డలో నీళ్లు నింపండని, కన్నెపల్లి ఎత్తండి అంటూ మొన్న కన్నె స్తె పల్లి పోయాడని ప్రస్తావించారు. మేడిగడ్డలో గేట్లు దించి నీళ్లు నిలబెడితే రేపు మేడిగడ్డ తెగిపోతే భద్రా చలం రాముడే ఉండదన్నారు. ఖమ్మం జిల్లాలో 44 ఊర్లు కొట్టుకుపోతాయని చెప్పారు. లుచ్చా రాజకీ కోసం భద్రాచలం కొట్టుకుపోయేలా చేయాలా? అని ప్రశ్నించారు. అధికార కాంక్ష మీద యాల సీఎం ఒక పిట్ట కథ చెప్పారు. “అధికారం కోసం బావ మరిది మర్రిచెట్టు మీద తపస్సు చేస్తుంటే అదే చెట్టు కింద బావ తపస్సు చేస్తున్నాడు. దేవుడు ప్రత్యక్షమై మొదట చెట్టు కింద ఉన్న బావను ఏం కావాలో కోరు కోమంటే బావమరిదికి ఇచ్చే దానికి రెట్టింపు అడిగా డట. తర్వాత దేవుడు మర్రిచెట్టు మీదకు వెళ్లి బావ మరిదిని ఏం కావాలో కోరుకో అని అడిగితే బావ ఏం కోరుకున్నాడో చెప్పమన్నాడట. బావమరిదికి ఇచ్చిన దానికి రెండు రెట్లు అడిగాడని చెప్పాడట. దాంతో బావమరిది తనకు ఒక కన్ను పొడవమని అడగ డంతో దేవుడు తథాస్తు అన్నాడట. బావమరిదికి ఒక కన్ను లేదు. బావకు రెండు కళ్లు లేవు. రెండు కళ్లు లేని బావను భుజం మీద ఎక్కించుకొని బావ మరిది ఇక్కడే ఎక్కడో చింతకాని సభ దగ్గర పల్లీబరానీలు అమ్ముకుంటూ ఉండొచ్చు” అని ముఖ్యమంత్రి అప హాస్యం చేశారు. తెలివిలేని బావ, పబ్బులు, గబ్బు పనుల్లో తిరిగే బావమరిది. వీళ్లు వచ్చి కాంగ్రెసు ఓడిస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలియ కుండా, ఎవరు పోటీ చేస్తారో తెలియకుండా, ఏ రిజ ర్వేషన్ ఉంటదో తెలవకుండా సర్వే చేసి ఎవరు గెలు స్తారో నిర్ణయిస్తారంట అని దుయ్యబట్టారు.



### రాముడి మీద హరీశ్ ఒట్టేయాలి

నాలు హరీశ్రావు ఇప్పటికీ బీజేపీ వాళ్లతో చీకటి మంత చేస్తున్నారని, అబద్ధమైతే వైతే భద్రాచలం రాముడి మీద, మామ కేసీఆర్ మీద ఒట్టేసి చెప్పాలని ముఖ్య మంత్రి సవాల్ విసిరారు. కేసులకు భయపడి పార్టీని బీజేపీలో విలీనం చేసే ప్రణాళిక ఉందని స్వయంగా కవితే చెప్పారని గుర్తు చేశారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల నుంచి 1400 కోట్లు కొల్లగొట్టారని కేటీఆర్ చెల్లెలే చెబుతోందని ప్రస్తావించారు. కేసీఆర్ రెండో సారి గెలిచినప్పుడు హరీశ్ను మంత్రిని చేయడానికి ఏడాది పట్టిందని, మెడలు పట్టి పార్టీలోంచి వెళ్లగొట్టే ప్రయత్నం జరిగిందని అన్నారు. హరీశ్ కన్నెపల్లికి వెళ్లినపుడు కేటీఆర్ను వెంట తీసుకెళ్లలేదని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతీ పథకం మరింత మెరుగ్గా అమలు చేస్తున్నామని చెప్పారు. రాజకీ యంగా తనకు పాలమూరు ప్రాణమైతే తన రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం జిల్లా గుండెలా పని చేసిందని రేవంత్ అన్నారు. రాహుల్ను ప్రధానమం త్రిని చేయడం లక్ష్యంగా ప్రస్తుత ఆశీర్వాద సభస్థలంలోనే 5 లక్షల మందితో రాహుల్గాంధీ సభఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

### భరోసా చివరి వాయిదా విడుదల

సభలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల, పొంగు లేటి చేతుల మీదుగా రైతు భరోసా నిధులు, మొక్క జొన్న రైతులకు చెల్లింపులు, భూధార్ కార్డులు అందించారు. రైతు భరోసా కింద 9 ఎకరాల నుంచి 54 ఎకరాల వరకు మిగిలిన రైతులకు రూ.1,009 కోట్లు జమ చేసి 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసా చెల్లింపునకు ముగింపు ఇచ్చారు. మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబం ధించి రూ.3,546 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా కొందరు రైతులకు చెక్కులు అందించారు. ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామంలో సాగులో ఉండి రికా ర్డులు లేని రైతులకు సర్వే నిర్వహించిన అనంతరం భూధార్ కార్డులు, ఈ- పాస్ పుస్తకాలు ముఖ్య మంత్రి చేతులమీదుగా అందజేశారు.

# గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

**రెండున్నర ఏళ్లలోనే మహిళలకు**
**రూ. 67,000 కోట్ల రుణాలు**

**పండించిన ప్రతి గింజను కొంటున్నాం**

**రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి**

**ఖమ్మం,జూలై10 :** తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ.



8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్ధాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

# దంపతుల మిస్సింగ్ కేసులో కొత్త కోణం

**అధిక వడ్డీ ఆశతో 50 కోట్లు ముంచినట్లు వెల్లడి**

**పలువురి ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**హైదరాబాద్,జూలై10 :** హైదరాబాద్‌లోని చెర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో స్విట్జర్లాండ్‌కు వెళ్లినట్లు చెప్పి అదృశ్యమైన దంపతుల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. తొలుత మిస్సింగ్ కేసుగా నమోదైన ఈ ఘటనలో తాజాగా భారీ ఆర్థిక మోసం ఆరోపణలు వెలుగులోకి రావడంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. పబ్బా చంద్రశేఖర్ (51), ఆయన భార్య పబ్బా స్వప్న (42) జూన్ 22న స్విట్జర్లాండ్‌కు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. అయితే ఆ తర్వాత జూలై 8 వరకు వారు కుటుంబ సభ్యులను ఫోన్ లేదా ఇతర మార్గాల్లో సంప్రదించలేదు. ఇద్దరి మొబైల్ ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్‌లో ఉండటంతో అనుమానం వ్యక్తం చేసిన వారి కుమార్తె పబ్బా శ్రేయ చెర్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దంపతుల ఆచూకీ కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వారం రోజుల క్రితమే పబ్బా చంద్రశేఖర్ దంపతులపై పలువురు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎక్కువ వడ్డీ ఇస్తామని, వివిధ పెట్టుబడి పథకాల పేరుతో డబ్బులు పెట్టిస్తామని చెప్పి సుమారు రూ.50 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌లో పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించిన అనంతరం పబ్బా చంద్రశేఖర్ దంపతులు స్విట్జర్లాండ్‌కు వెళ్లి అక్కడే తలదాచుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మిస్సింగ్‌గా కనిపిస్తున్న ఈ ఘటన వెనుక ఆర్థిక నేరం కోణం కూడా ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దంపతులు నిజంగా స్విట్జర్లాండ్‌కు వెళ్లారా.? ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు.? వారు దేశం విడిచి వెళ్లడానికి ముందు ఆర్థిక లావాదేవీలు ఎలా జరిగాయి.? అనే అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. అలాగే మోసం ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలిస్తూ.. ఈ రెండు కేసుల మధ్య సంబంధం ఉందా అనే దిశగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు దంపతుల ప్రయాణ వివరాలు, బ్యాంకు లావాదేవీలు, బాధితుల ఫిర్యాదులు, విదేశీ ప్రయాణ రికార్డులను పరిశీలిస్తూ కేసును ఛేదించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం హైదరాబాద్‌లో సంచలనంగా మారింది.

# గురుదక్షిణ కోసమే ఏపీకి మన జలాలు ధారాదత్తం!

**నీళ్లు ఎత్తిపోయలేక అబద్ధాలతో కవర్ చేయడం హీనమైన చర్య**

**రికార్డు స్థాయిలో 28లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడే బరాజ్ చెక్కుచెదరలే**

**ఇప్పుడు లక్ష క్యూసెక్కులకే ఏదో జరిగిపోతుందని భ్రమలెందుకు?**

**గోదావరిలో వరద లేకుంటే పట్టిసీమ మోటర్లు ఎలా నడుస్తున్నయ్?**

**సీఎం రేవంత్ చేతగానితనంతో కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు**

**రాజకీయ కక్షతో కాళేశ్వరం నీళ్లివ్వకుండా రైతులకు ద్రోహం**

**వెంటనే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేయాలి .. రిజర్వాయర్లు నింపాలి**

**బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్**



**హైదరాబాద్, జూలై 10:** 'కండ్లముందే 60 టీఎంసీల నీళ్లు తరలిపోతున్నా సీఎం రేవంత్‌రెడ్డి చేతులు ముడుచుకొని కూర్చున్నారు.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే తెలంగాణ జలాలను ఏపీకి వదిలేస్తున్నారా? గోదావరిలో పుష్కలంగా జలాలు అందుబాటులో ఉన్నా, రాజకీయ కక్షతో మోటర్లు ఆన్ చేయకుండా రైతాంగానికి ద్రోహం చేస్తున్నారు. రేవంత్ వైఖరి తెలంగాణకు శాపంగా, ఆంధ్రాకు వరంగా మారింది' మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గోదావరిలో వరదలు లేవని చెప్తున్న రేవంత్‌రెడ్డి, మరి పట్టిసీమ మోటర్లు నిరంతరాయంగా ఎలా నడుస్తున్నాయో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం పట్టిసీమ, తాడిపూడి, పురుషోత్తమపట్నం, పుషర ఎత్తిపోతల ద్వారా 24 మోటర్లను పూర్తిస్థాయిలో నడుపుతూ ఇప్పటికే 60 టీఎంసీలకుపైగా గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తరలించుకుపోయిందని మండిపడ్డారు. కన్నెపల్లి నుంచి నీళ్లు లిఫ్ట్ చేయని ముఖ్యమంత్రి తన చేతగానితనాన్ని అబద్ధాలతో కవర్ చేసుకోవాలని చూడటం హీనమైన చర్య అంటూ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్‌పై పలు ప్రశ్నలు సంధించారు. ఒకవైపు చివరి ఏడాదిలో రాజకీయాలు చేద్దాం.. అంటూనే మరోవైపు ప్రతి బహిరంగ సభలో ఎందుకంత ఆవేశం, అసహనంతో రగిలిపోతున్నావు? అని ముఖ్యమంత్రిని నిలదీశారు. రిటైర్డ్ ఇంజినీర్ల సుదీర్ఘ అనుభవాన్ని, ఎల్ నినో కరువు హెచ్చరికలను పకనబెట్టి నీటిని ఒడిసిపట్టకపోవడం, ఏపీకి ఉదారంగా విడిచిపెట్టడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కన్నెపల్లి మోటర్లు ఆన్ చేసి.. రిజర్వాయర్లన్నీ నింపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

### హైదరాబాద్‌కు తాగునీటి ముప్పు

ఎల్లంపల్లి ప్రాజెక్టులో 20.18 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 5.48 టీఎంసీలే ఉన్నదని, ఇది డెడ్ స్టోరేజీ(3.32 టీఎంసీలు)కి చేరువలో ఉన్నదని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ తాగునీటి సరఫరాకు 10 టీఎంసీలు, మిషన్ భగీరథకు 6.57 టీఎంసీలు, ఎన్‌టీపీసీ, పరిశ్రమలు, సాగునీటి అవసరాలకు పెద్ద ఎత్తున కేటాయింపులు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరితే హైదరాబాద్‌కు రాబోయే తాగునీటి సమస్యకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రమాద ఘంటికలు మోగుతున్నా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు ఏం చేస్తున్నారని నిలదీశారు.

### రైతుల శాపం నుంచి తప్పించుకోలేరు

దేవాదుల ప్రాజెక్టులో పది మోటర్లు ఉన్నప్పటికీ రేవంత్ సరార్ మొక్కుబడిగా ఒకటీరెండు మాత్రమే నడుపుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. దేవాదుల నుంచి వృథాగా పోతున్న జలాలను ఏపీ వాడుకొంటున్నా, ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు పెదవులు మూసుకున్నారని, పదవులు అనుభవించడానికే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. అటు నల్లగొండ జిల్లాలో సాగునీటి కోసం రైతులు ధర్నాలు చేస్తున్నా, నీళ్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత జిల్లా ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ నిర్మించిన సీతారామ పంపుల ద్వారా ఖమ్మం రైతులకు నీళ్లు అందుతుంటే, దేవాదుల పంపులు ఆపడం వెనుక ఉన్న చీకటి ఒప్పందం ఏందని ప్రశ్నించారు. రైతుల కడుపుమీద కొట్టే రాజకీయాలు మంచివి కావని, తెలంగాణను కరువుబారిన నెట్టి చంద్రబాబు రుణం తీర్చుకునే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ భవిష్యత్తు తాగు, సాగునీటి గోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని, తెలంగాణ రైతుల శాపం నుంచి ఈ ప్రభుత్వం తప్పించుకోలేదని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే కన్నెపల్లి పంపులను ఆన్ చేసి, అన్ని రిజర్వాయర్లను తక్షణమే నింపాలని డిమాండ్ చేశారు.

# టిఆర్ఎస్‌ను గెలిపిస్తే.. అక్క రాజ్యం చూపిస్తా

**తమ ప్రభుత్వంలో రైతుకు కుర్చీ వేసి గౌరవిస్తాం**

**మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్కటిస్తాం**

**గిరిజనుల సమస్యలై ఢిల్లీ దాకా కొట్లాడుతాం**

**పాంచజన్యంతో ముందుకు వెళతామన్న కవితక్క**

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై10:** ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తానని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. కొత్త పార్టీలో మార్పులు ఉంటాయని.. 'పాంచజన్యం' పేరుతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎంత పెద్ద సమస్యకైనా మొదటి అడుగుతోనే పరిష్కారం.. తన ప్రయాణానికి మీ సహకారం కావాలని ప్రజలను కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త గంగారం గ్రామం ఆదివాసి నాయకపోడు గ్రామాల్లో సమస్యలు వారి జీవన విధానాన్ని తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మీ ముందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరించారు. సమాజంలో ఉన్న వెనకబడిన వ్యవస్థను మార్చడానికే ఆడబిడ్డగా ధైర్యంగా తాను ముందుకు వచ్చానని పేర్కొన్నారు. మీ గ్రామానికి రావడం పుట్టింటికి వచ్చినట్లుగా ఉంది.. గ్రామ దేవతల దర్శనం కల్పించిన ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మార్పు రాలేదు.. నిరుద్యోగం, కరెంట్ కష్టాలు ఇంకా పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకపోడు జాతిని 'గోండు నాయకపోడు' అని పిలవడం తీవ్ర బాధాకరమని అన్నారు. 1950 రికార్డుల్లో నాయకపోడు పేరు లేకపోవడం దురదృష్టకరం.. గిరిజనుల హక్కుల కోసం ఢిల్లీ దాకా పోరాడుతామని పేర్కొన్నారు. తెలంగాణలో ఆదివాసీకి బిడ్డలు బైక్ కొందామన్నా బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని అన్నారు. బ్యాంకులు లూటీ చేసిన వారి అప్పులు మాఫీ చేసిన బీజేపీ సర్కార్.. గిరిజనులకు ఎందుకు రుణాలు ఇవ్వట్లేదు? అని ఆ పార్టీ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. విదేశాల తరహాలో ఇక్కడి ఆదివాసీలకు రూ.2 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు బ్యాంక్ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలి.. ఇది వారి ప్రాథమిక హక్కు అని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

### డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో పోరాటం సాగుతుందని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 20వ తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గంలో నిరాహార దీక్ష చేయనున్నట్లు కవిత ప్రకటించారు. శుక్రవారం ఆమె మణుగూరులో పర్యటించారు. రెండో విడత 'బాయిబాట' రెండో రోజు పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి పీకే ఓసీపీ-2 ను సందర్శించారు. ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

**ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి**

**రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన**

**సిద్దిపేట,జూలై10:** ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు.నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్




మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి

వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

# సకలం చెరువు శిఖంలో ఫాతిమా కాలేజీ

**హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు**

**ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది**

**ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శలు**



**హైదరాబాద్,జూలై10:** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోదని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చివేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ (ఈ÷ఒ) గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కాగా, సకలం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఒవైసీ కాలేజీ ఉందనే అంశంపై ఇటీవల రాజకీయంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బండి సంజయ్ చేసిన పోస్టు.. తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దుమారం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు

**ప్రాజెక్ట్ పునరుద్ధరణపై కావాలనే జాప్యం**

**నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపీ ఈటెల**

**హైదరాబాద్,జూలై10:** కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్లు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఉఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలి

**యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ మహాధర్నా**

**యాదాద్రి భువనగిరి,జూలై10:** కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ మహాధర్నా చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లే రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలన్నారు. నిరసన కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు, చింతల వెంకటేశ్వర్లు, క్యామ మల్లేష్, కల్లూరి రామచంద్రారెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కన్నెపల్లి నుంచి 93.5మీటర్ల నుంచి నీటిని ఎత్తిపోసుకొనే అవకాశమున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రాణహిత జలాలను ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నదని మండిపడ్డారు. సీజన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు 50టీఎంసీల జలాలను దిగువకు తరలిపోయినట్టు గణాంకాలే వెల్లడిస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఈ మూడు లిఫ్టుల వ్యవస్థను సురక్షితంగా తిరిగి వినియోగించుకోవడమే అత్యంత ముఖ్యమని వారు అన్నారు. ఎత్తిపోయడానికి నీళ్లే లేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన గంటల్లోనే దిగువన.. పట్టిసీమ, తాడిపూడి పంపులను ఏపీ సర్కార్ ఆన్ చేసినా గుర్తించడం లేదా అని అన్నారు. తెలంగాణలో వానల్లేక పంటలు ఎండుతున్నా, మేడిగడ్డలో ప్రాణహిత వరద పారుతున్నా గోదావరి జలాలను ఎత్తిపోయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతులురావడం లేదన్నారు. కానీ, అందివచ్చిన అవకాశంగా చంద్రబాబు సర్కార్ మాత్రం నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభించింది. ఆంధ్రాకు నీళ్లు పారించేందుకే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. పట్టిసీమకు గోదావరిని పంపేందుకే ఇక్కడ పట్టించుకోవడం లేదా అని నిలదీసారు. రేవంత్ సర్కార్ తీరుతో ప్రాణహిత జలాలు తెలంగాణకు కాకుండా పోతున్నాయి. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయకుండా దిగువకు వదిలిపెడుతున్నది. మొత్తంగా ఏపీ కోసమే రేవంత్ సర్కార్.. కన్నెపల్లి పంపులను ఆన్‌చేయడం లేదని వారు ఆరోపించారు.

## ఇరాన్‌పై అమెరికా మిస్సైల్ దాడులు

**అణు కేంద్రం వద్ద పేలిన భవనం**



**టెహ్రాన్ :** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జూన్‌లో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో ఉద్రిక్తతలు మళ్లీ యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. గురువారం అమెరికా, ఇరాన్‌లు పరస్పరం దాడులు చేసుకున్నాయి. గురువారం తెల్లవారుజామున ఇరాన్‌లోని అణు విద్యుత్ కేంద్రం బుషెహర్ ప్లాంట్‌పై అమెరికా మిస్సైల్ దాడులు చేసింది. దీంతో అణు ప్లాంట్ ఆవరణలోని ఓ భవనం దెబ్బతింది. అమెరికా మిస్సైల్ దాడి చేసిన వెంటనే ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు వెంటనే స్పందించి ఎదురుదాడి చేశాయి. పరస్పర దాడుల కారణంగా ఆ ప్రాంతం మొత్తం పేలుళ్ల శబ్దాలతో హోరెత్తింది. ఇరాన్ అణు విద్యుత్ కేంద్రం ఉన్న 'బుషెహర్' ప్రాంతంతో పాటు చోగడక్, బందర్ అబ్బాస్, వ్యూహాత్మక ఓడరేవు ఉన్న కొనారక్ ప్రావిన్స్‌లలో భారీ పేలుళ్లు సంభవించినట్లు సమాచారం. బుషెహర్ నగర శివార్లలోని మిలిటరీ ప్రధాన కార్యాలయంపై కూడా మిస్సైల్ దాడి జరిగింది. గడిచిన 48 గంటల్లో ఇరాన్ తీరప్రాంతాల్లోని దాదాపు 170కి పైగా సైనిక స్థావరాలపై అమెరికా సైన్యం దాడులు చేసింది. హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్న ఇరాన్‌ను దెబ్బతీసేందుకే ఈ చర్యలు ఈ దాడులు చేస్తున్నట్లు అమెరికా స్పష్టం చేసింది.

## కరూర్ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

**విజయ్ ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు**

**చెన్నై :** విజయ్ ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కరూర్ తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగ పత్రాల పంపిణీకి కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ నియామక పక్రియను ముందుకు తీసుకెళ్లవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగ నియామకాలు కేవలం 'తాత్కాలికం' మాత్రమేనని న్యాయస్థానం మెలిక పెట్టింది. భవిష్యత్తులో తుది తీర్పుకు లోబడి ఈ నియామకాలు ఉంటాయని స్పష్టం చేసింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్ శక్తివేల్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా ధర్మాసనం.. ప్రభుత్వం ఈ ఉద్యోగాలు ఇవ్వడానికి అనుసరించిన మార్గదర్శకాలు ఏమిటి?.. బాధితుల కుటుంబాలకు ఆ అర్హతలు ఉన్నాయా లేదా? అనే విషయాలపై పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎలాంటి స్పష్టమైన పాలసీ లేకుండా.. విపత్తు బాధితులకు ఉద్యోగాలు కేటాయించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16 (సమానత్వ హక్కు) పరిధిలోకి వస్తుందో లేదో సమీక్షిస్తామని పేర్కొంది. కాగా, బాధితుల కుటుంబాలకు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం విజయ్ నియామక పత్రాలు అందజేయనున్నారు. అయితే, ఈ కేసును కోర్టు మళ్లీ విచారించే వరకు లబ్దిదారులకు మొదటి నెల జీతం చెల్లించకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణను జూలై 21కి వాయిదా వేసింది.

## ఒకే కాన్పులో నలుగురు పిల్లల జననం

**తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాల వెల్లడి**

**జయపుర :** రాజస్థాన్ లోని ఝులావర్ లో ఒక అరుదైన ఘటన చోటుచేసుకుంది. 25 ఏళ్ల ఓ మహిళ ఒకే ప్రసవంలో నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. వారిలో ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ ఉన్నారు. శిశువులు నెలలు నిండకుండానే జన్మించడం, బరువు కూడా తక్కువగా ఉండటంతో వారిని ప్రస్తుతం నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో ఉంచి వైద్యులు ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ఝులావర్ నగరంలోని భోయ్ మొహల్లా నివాసితులైన జ్యోతి కశ్యప్ (25), అరుణ్ కశ్యప్ దంపతులకు ఇప్పటికే ఒక సంతానం ఉంది. రెండో ప్రసవం కోసం ఆమె స్థానిక ప్రభుత్వ హీరా కున్వర్ బా మహిళా ఆసుపత్రిలో చేరారు. బుధవారం ఉదయం వైద్యులు ఆమెకు సిజేరియన్ నిర్వహించగా నలుగురు శిశువులు జన్మించారు. సుమారు 29 వారాలకే ప్రసవం జరగడంతో శిశువులు కేవలం 1.1 కిలోల నుంచి 1.2 కిలోల బరువు మాత్రమే ఉన్నారు. సాధారణంగా పూర్తి నెలలు నిండిన శిశువులు 2.5 కిలోల బరువు ఉంటారని, అయితే ఈ శిశువుల ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో వారికి శ్వాస అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వైద్యులు వెల్లడించారు. తన వృత్తి జీవితంలో ఒకే ప్రసవంలో నలుగురు శిశువులు జన్మించడం చూడటం ఇదే మొదటిసారని డాక్టర్ విశాల్ పేర్కొన్నారు. సాధారణంగా ప్రతి 24,000 ప్రసవాల్లో ఒకరికి మాత్రమే ఇలా జరిగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తల్లి జ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆమెను గైనకాలజీ వార్డుకు తరలించినట్లు వైద్యులు తెలిపారు. శిశువుల్లో ఒకరి ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడగా మిగిలిన ముగ్గురి పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు. ఈ పరిణామంపై తండ్రి అరుణ్ కశ్యప్ హర్షం వ్యక్తంచేశారు. తాను ఒక కుమార్తె పుడుతుందని ఆశించాను. కానీ దేవుడు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడిని ప్రసాదించాడు. దైవ నిర్ణయం ఏదైనా తమకు సంతోషమేనని ఆయన పేర్కొన్నారు.

## తీరం వైపు దూసుకొస్తున్న తుఫాన్


**అప్రమత్తమైన చైనా ప్రభుత్వం**

**బీజింగ్ :** చైనా వైపు మరో రక్కసి తుఫాను దూసుకొస్తోంది. తూర్పు తీరంవైపు బావి తుఫాను వస్తోందని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. తుఫాను తీవ్రత అంతకంతకూ పెరుగుతున్న రీత్యా వాతావరణ శాఖ గురువారమే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శనివారం తుఫాను మొదట తైవాన్‌ను తాకి అనంతరం చైనాలోని ఫుజియన్, జెజియాంగ్ ప్రావిన్సుల్లో తీరాన్ని తాకనుంది. ప్రభావిత ప్రావిన్సుల్లో 40 సెంటీమీటర్ల వరకూ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేశారు.రక్కసి తుఫాను దూసుకొస్తున్న నేపథ్యంలో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. తీరానికి సమీపంలోని 17 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. 1.70 లక్షల మంది విపత్తు నిర్వహణ సిబ్బందిని సిద్ధంగా ఉంచింది. తీర ప్రాంతాలతో పాటూ బీజింగ్ వరకూ తుఫాను ప్రభావం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం మధ్యాహ్నమే రాజధాని బీజింగ్‌లో అధికారులు ఎమ్జర్జ÷న్సీని ప్రకటించారు. స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. క్రీడాకార్యక్రమాలను వాయిదా వేశారు. ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు, గాలులతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. తైవాన్‌లో కూడా హైఅలర్ట్ ప్రకటించారు. పలు ప్రాంతాల్లో ఇప్పటికే విమాన సర్వీసులు నిలిచిపోయాయి. హాంకాంగ్ ఎయిర్‌లైన్స్ పలు విమాన సర్వీసులను రద్దు చేసింది. గ్రేటర్ బే ఎయిర్‌లైన్స్ కూడా పలు విమాన సర్వీసులను నిలిపివేసింది. మిగిలిన విమానాలను దారి మళ్లించింది.

# కోహెడలో హోల్‌సేల్ చేపల మార్కెట్

**రూ.47.03 కోట్ల వ్యయంతో నిర్మాణం**

**శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**



**రంగారెడ్డి,జూలై10 :** రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ. 47.03 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన చేసారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలుక మధు, రంగారెడ్డి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దూస వెంకటేష్, ఫిషరీస్ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ, అడిషనల్ కలెక్టర్ చంద్రా రెడ్డి, మత్స్యకారులు పాల్గొన్నారు. తెలంగాణ మత్స్య రంగ చరిత్రలో మరో చారిత్రక ఘట్టంగా నిలిచే కోహెడలో అంతర్జాతీయ మంచినీటి చేపల ఎగుమతుల కేంద్రం శంకుస్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సముద్రతీర ప్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా అంతర్గత రాష్ట్రంలో ఇటువంటి ఆధునిక ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కావడం తెలంగాణకు గర్వకారణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడం, వారికి శాశ్వత ఉపాధి కల్పించడం, అంతర్జాతీయ మార్కెట్లకు అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టింది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో సుమారు రూ.47 కోట్ల వ్యయంతో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ ప్రస్తుతం మంచినీటి చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. 2025లో రాష్ట్రంలో సుమారు 4.20 లక్షల టన్నుల చేపలు, 15 వేల టన్నుల మంచినీటి రొయ్యల ఉత్పత్తి నమోదైంది. ఈ ఎగుమతుల కేంద్రం అందుబాటులోకి రావడంతో రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే చేపలకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లు లభించి మత్స్యకారులకు మెరుగైన ధరలు అందనున్నాయి. తెలంగాణ చేపలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు దక్కనుంది. ఈ కేంద్రంలో ఆధునిక శీతల గిడ్డంగులు, శుద్ధి యూనిట్లు, ప్యాకేజింగ్ కేంద్రాలు, శిక్షణా కేంద్రం, కస్టమ్స్ సదుపాయాలు, భారీ హోల్‌సేల్ మార్కెట్ వంటి అన్ని ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. సుమారు 2 వేల మంది వ్యాపారులు ఇక్కడ వ్యాపారం నిర్వహించే అవకాశం ఉండగా, లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకేజింగ్, రవాణా తదితర రంగాల్లో సుమారు 5 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రాజెక్టు కేవలం చేపల మార్కెట్ మాత్రమే కాకుండా తెలంగాణ మత్స్య రంగాన్ని ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం చేసే అభివృద్ధి వేదికగా నిలవనుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, మత్స్యకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే ప్రతి చేపకు ప్రపంచ మార్కెట్ అందించడమే మా లక్ష్యం. మత్స్యకారుల కుటుంబాల్లో ఆర్థిక సంతోషం నింపడమే మా ప్రభుత్వ సంకల్పం.' అని ప్రభుత్వం పేర్కొంది.

## ఓఆర్ఆర్ ప్రమాదాల నివారణకు చర్యలు

**ప్రత్యేక దృష్టి పెట్టిన నగర పోలీసులు... అత్యాధునిక సాంకేతికతో అరికట్టే చర్యలు**

**హైదరాబాద్,జూలై10 :** ఔటర్ రింగ్ రోడ్డుపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నగర పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు టీజీఐసీసీసీలో సీపీ వీసీ సజ్జనార్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్‌పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 80 క్రిటికల్ స్పాట్లను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్రమాదాల నివారణకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే ఏఐ ఆధారిత ఎలక్ట్రానిక్ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను ఆటోమేటిక్‌గా గుర్తించి కఠిన చర్యలు తీసుకునేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్‌పై నమోదవుతున్న ట్రాఫిక్ ఉల్లంఘనల్లో 99 శాతం రిపీటెడ్ వైలేషన్స్ ఉన్నట్లు వెల్లడించారు. తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను ప్రత్యేకంగా గుర్తించి వారిపై నిఘా పెంచనున్నట్లు ఆయన తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, లేన్ క్రమశిక్షణ పాటించక పోవడం వంటి ఉల్లంఘనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఓఆర్ఆర్‌పై వాహనాలు బ్రేక్‌డౌన్ అయినప్పుడు వాటిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. రోడ్డు మధ్యలో వాహనాలను నిలిపివేయడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపవద్దని వాహనదారులను పోలీసులు హెచ్చరించారు. వాహనం ఏదైనా కారణంతో ఆగిపోతే వెంటనే 14449 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి సహాయం పొందాలని సూచించారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణించే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్ బట్టబయలు

**ఈగిల్ ఫోర్స్ దాడిలో వ్యక్తి అరెస్ట్**

**హైదరాబాద్,జూలై10 :** బాలానగర్‌లోని ఫతేనగర్‌లో భారీ డ్రగ్స్ రాకెట్‌ను ఈగల్ ఫోర్స్ టీం శుక్రవారం బట్టబయలు చేసింది. స్థానికంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ఆకాష్ అనే వ్యక్తిని ఈ టీం అరెస్ట్ చేసింది. అతడి ద్వారా మరో 29 మంది గంజాయి వినియోగదారులను అదుపులోకి తీసుకుంది. వీరందరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. దీంతో వారందరికీ పాజిటివ్ వచ్చింది. అలాగే 29 మంది నుంచి 17.8 గ్రాముల గంజాయిని ఈగల్ ఫోర్స్ టీం స్వాధీనం చేసుకుంది. రూ.500కు 5 గ్రాముల చొప్పున ఈ ముఠా గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో గుర్తించింది. పట్టుబడిన వారిలో 11 మంది సింగిల్ పేరెంట్ పిల్లలు కాగా మరో ముగ్గురు అనాథలు అని ఈ టీం వివరించింది. అలాగే ఫతేనగర్, ధూల్‌పేట్, నానక్‌రామ్‌గూడ ప్రధాన గంజాయి సరఫరా కేంద్రాలుగా ఉన్నాయని ఈ విచారణలో గుర్తించారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న 78 ఏళ్ల చంద్రమ్మ పరారీ ఉంది. ఇక పలువురు పరారీలో ఉన్నారని.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఈగల్ టీం వివరించింది. డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ కోసం హాట్‌స్పాట్లలో ఆకస్మిక దాడులు కొనసాగుతాయని ఈగల్ ఫోర్స్ స్పష్టం చేసింది. డ్రగ్స్ విక్రయంపై ఈ రోజు ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1908కు ఫిర్యాదు వచ్చింది. దీంతో ఈగల్ టీం ఈ ఆపరేషన్ చేపట్టింది.

## నిర్ణీత గడువులోగా సర్ పక్రియ పూర్తి చేయాలి

**ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ**

**హైదరాబాద్,జూలై10 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ పక్రియపై పవన్ కుమార్ శర్మ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు(డిఇఓలు), ఓటరు జాబితా పరిశీలకులు పాల్గొన్నారు. సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజెషన్ పక్రియలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పక్రియను మరింత వేగవంతం చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు. సర్ పక్రియలో అత్యుత్తమ పనితీరును కనబరిచిన జిల్లాల ఎన్నికల అధికారులతో కమిషన్ మాట్లాడి, వారు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను తెలుసుకుంది. ఆ వ్యూహాలను ఇతర జిల్లాలు కూడా అమలు చేసి, ఎన్యూమరేషన్ పక్రియను పూర్తి చేసి చేయాలని ఆదేశించారు. దనంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ పక్రియలను ప్రతిరోజూ నిర్దేశిరచిన లక్ష్యాల ప్రకారం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారికి భారత ఎన్నికల కమిషన్ ఆదేశించింది. దీంతో ÷ూఎఖీ 2026 పక్రియను నిర్ణీత సమయంలో విజయవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది.

## 15 నుంచి ఈహెచ్‌ఎస్ హెల్త్ కార్డులు

**ఉద్యోగులతో భేటీలో సిఎస్ నిర్ణయం**

**హైదరాబాద్,జూలై10 :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) హెల్త్ కార్డులను జులై 15 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈహెచ్ఎస్ అమలుతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు పొందే అవకాశం కలగనుంది. ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మరోవైపు ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో ప్రకటించనుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్వాగతించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందని వారు పేర్కొన్నారు. హెల్త్ కార్డుల అమలుతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దాడులు చేస్తున్నా కానరాని మార్పులు

**క్లౌడ్ కిచెన్ సెంటర్‌లో కాలం చెల్లిన పదార్థాలు**

**దాడుల్లో గుర్తించిన అధికారులు**

**హైదరాబాద్,జూలై10 :** హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ క్లౌడ్ కిచెన్‌లో కుళ్ళిపోయిన, గడువు ముగిసిన పదార్థాలతో వంటలు చేస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో తేలింది. వరుస దాడులు చేస్తున్నా పరిస్థితుల్లో మార్పు కానరావడం లేదు. కొండాపూర్‌లోని 'రెబెల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అనే క్లౌడ్ కిచెన్ సెంటర్ నుండి ఓవెన్ స్టోరీ, బెహ్రూజ్ బిర్యానీ, ఫాసోస్, స్వీట్ ట్రూత్, వెండీస్, లంచ్‌బాక్స్ వంటి చాలా బ్రాండ్ల పేర్లతో ఆన్‌లైన్‌లో ఫుడ్ డెలివరీ చేస్తున్నారు. అయితే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ బృందం ఇక్కడ తనిఖీలు చేసింది. గడువు ముగిసిపోయిన పెరుగు ప్యాకెట్లను, గ్రేవీని అధికారులు గుర్తించారు. ఈ పాడైపోయిన పెరుగుతోనే కస్టమర్ల కోసం మజ్జిగ తయారు చేస్తున్నట్లు కనిపెట్టారు. కిచెన్ పరిసరాల్లోని వాష్ రూమ్‌లు/స్నానాల ప్రదేశాలు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడ పనిచేసే సిబ్బందికి సంబంధించిన హెల్త్ సర్టిఫికెట్లలో మార్చినట్లు అధికారులు గుర్తించారు. అసలు మెడికల్ రిపోర్టులకు, వీరు చూపించిన సర్టిఫికెట్లకు అస్సలు సంబంధం లేదు. ఈ లోపాలు ఉన్న... అక్కడ కొన్ని మంచి పద్ధతులు కూడా కనిపించాయి. వంటల్లో కృత్రిమ రంగులు వాడకపోవడం, వంట చేసేవాళ్లు హెయిర్‌నెట్లు ధరించడం, నూనె నాణ్యతను పరీక్షించడం వంటివి బాగున్నాయి. దీంతో పరిశుభ్రత రేటింగ్‌లో ఈ అవుట్‌లెట్‌కు 100కి 78 మార్కులు వచ్చాయి. అధికారులు గడువు ముగిసిన వస్తువులన్నింటినీ అక్కడికక్కడే పారవేయించారు. లోపాల న్నింటినీ తక్షణమే సరిదిద్దుకోవాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. నకిలీ మెడికల్ సర్టిఫికెట్ల వ్యవ హారంపై విడిగా విచారణ జరుపుతామని చెప్పారు. సైబరా బాద్ వ్యాప్తంగా హోటళ్లు, క్లౌడ్ కిచెన్లు, ఇన్‌స్టామార్ట్ గోడౌ న్లు, కాలేజీ మెస్‌లలో సీఎంసీ అధికారు లు వరుస దాడు లు చేస్తున్నారు. మరికొన్ని ఘోరాలు బయట పడ్డాయి. రెయిన్ బో విస్టాస్ రెస్టారెంట్లో ఎలుకల రెట్టలు, కుళ్ళిపోయిన పుట్టగొడుగులు దొరికా యి. మాదాపూర్ శ్రీ చైతన్య, నారాయణ కాలేజీల సెంట్ర ల్ కిచెన్ పరిసరా ల్లో పిల్లి మలం, వీధి కుక్కలు తిరుగుతూ కనిపించాయి. గజులరామారం ఇన్‌స్టామార్ట్ గోడౌన్లో ఎక్స్‌పైరీ అయిపో యిన చీజ్, పెరుగు నిల్వ ఉంచారు. కొంపల్లి రిలయన్స్ స్మార్ట్ బజార్లో గడువు ముగిసిన ప్యాకెట్లు, పురుగులు పట్టేసిన సరుకులు కనిపించాయి. చాలా చోట్ల ఆహార పదార్థాలు తయారుచేసే సిబ్బందికి కనీస వైద్య ధృవీకరణ పత్రాలు లేకపోవడం లేదా గడువు ముగిసిపోవడం వంటి తప్పులు పదే పదే జరుగుతున్నట్లు అధికారులు మండిపడ్డారు.

# ఆఖిరి టీ20కి భారత జట్టులో భారీ మార్పులు

## రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్



ఇంగ్లండ్ పర్యటనలో వరుస పరాజయాలతో సిరీస్ కోల్పోయిన టీమిండియా నామమాత్రపు ఆఖరి టీ20కి సిద్ధమైంది. శనివారం సౌతాంప్టన్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్ కూడా గెలిచి అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. నాలుగో టీ20 విజయానంతరం ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఇదే విషయాన్ని తెలియజేశాడు. టీ20ల్లో అగ్రస్థానాన్ని అందుకోవడమే తమ లక్ష్యమని చెప్పాడు. దాంతో ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్, చెత్త బౌలింగ్‌తో వరుస పరాజయాలను మూటగట్టుకున్న టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. సంజూ శాంసన్ స్థానంలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడి తీవ్రంగా నిరాశపర్చిన వైభవ్‌ను పక్కనపెట్టవచ్చు. లేదంటే అతన్ని కొనసాగించి ఇషాన్ కిషన్‌పై వేటు వేసి సంజూ శాంసన్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించవచ్చు. ఏది ఏమైనా సంజూ శాంసన్ రీఎంట్రీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. అవసరమైతే అభిషేక్ శర్మకే రెస్ట్ ఇవ్వవచ్చు. ఇషాన్ కిషన్ కూడా ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తీవ్రంగా నిరాశపర్చాడు. ఐర్లాండ్‌తో రెండు టీ20ల్లో 1, 12 పరుగులు చేసిన ఇషాన్.. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో వరుసగా 0, 49, 13, 4 పరుగులు చేసి తీవ్రంగా నిరాశపర్చాడు. రెండో టీ20లో 49 పరుగులు చేసినా స్లోగా బ్యాటింగ్ చేసి విమర్శలపాలయ్యాడు. శివమ్ దూబే కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. అతన్ని తప్పించాలనుకుంటే యువ ఆల్‌రౌండర్ సూర్యాన్ష్ షెడ్గే తుది జట్టులోకి వస్తాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ కూడా దారుణంగా విఫలమయ్యాడు. టాపార్డర్‌ను కొనసాగించాలనుకుంటే సంజూ శాంసన్ కోసం తిలక్‌పై వేటు వేయవచ్చు. లేదంటే శివమ్ దూబేను కొనసాగించి సూర్యాన్ష్ కోసం తిలక్‌ను తప్పించవచ్చు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో తిలక్ వర్మ వరుసగా 13, 24, 3, 11 పరుగులే చేశాడు. ఇప్పటికే అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్షర్ పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా కొనసాగనుండగా.. వరుణ్ చక్రవర్తి గాయం నుంచి కోలుకుంటే బరిలోకి దిగుతాడు. లేదంటే వాషింగ్టన్ సుందర్ జట్టులో కొనసాగుతాడు. పేస్ బౌలర్లుగా ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ బరిలోకి దిగనున్నారు. హర్షిత్ రాణా కోలుకుంటే ప్రసిధ్ కృష్ణపై వేటు పడనుంది.

### ఇంగ్లండ్‌తో ఆఖరి టీ20కి భారత తుది జట్టు(అంచనా)

వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్/ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబే, తిలక్ వర్మ/సూర్యాన్ష్ షెడ్గే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్/వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా/ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్.

# స్మృతి మంధాన 'ట్రిపుల్ సెంచరీ'!



టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో 300 మ్యాచ్‌ల మైలురాయి అందుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ ద్వారా 29 ఏళ్ల స్మృతి మంధాన ఈ ఫీట్ సాధించింది. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న 12వ మహిళా క్రికెటర్‌గా గుర్తింపు పొందింది. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ రికార్డ్ గురించి మాట్లాడుతూ.. స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది. గత రాత్రే తనకు ఈ రికార్డ్ గురించి తెలిసిందని వెల్లడించింది. లార్డ్స్ వేదికగా 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడిన విషయాన్ని, ఆ కఠిన టోర్నీ తర్వాత తన భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని గుర్తు చేసుకుంది.'గత రాత్రే నేను 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడబోతున్నాననే విషయం తెలిసింది. ఓ ప్లేయర్‌గా ప్రతీ ఫార్మాట్‌లో ఎన్ని మ్యాచ్‌లు ఆడామనే విషయాన్ని లెక్కించుకోలేం. లార్డ్స్ వేదికగా ఆడిన 2017 ప్రపంచకప్ ఫైనల్ నాకు ఇంకా గుర్తుంది. ఆ ప్రపంచకప్‌లో నేను సరిగ్గా ఆడలేదు. నాకు మళ్లీ టీమిండియా తరఫున ఆడే అవకాశం లభిస్తుందా? అని అప్పుడు అనిపించింది. అలాంటి పరిస్థితుల నుంచి పుంజుకొని ఇప్పుడు లార్డ్స్ మైదానంలో 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం కంటే గొప్ప విషయం మరొకటి లేదు. లార్డ్స్ వేదికగానే టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరే అవకాశం మాకులభించింది. కానీ ఆ అవకాశాన్ని మేం సద్వినియోగం చేసుకోలేకపోయాం. కానీ ఇది క్రికెట్. ముందుకు సాగాల్సిందే. సెంచరీ చేసినా.. డకౌట్ అయినా.. మైదానంలో వెళ్లిన ప్రతీసారి సున్నా నుంచే మొదలు పెట్టాలి. టీమ్ విషయంలో కూడా అంతే. మంచి, చెడు రోజులు ఉంటాయి. కానీ మేం దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చేందుకు ప్రయత్నిస్తాం. ఈ ఏకైక టెస్ట్ కోసం మా జట్టు అన్ని విధాల సిద్ధమైంది.'అని స్మృతి మంధాన తెలిపింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా.. భారత్ తరఫున తెలుగు తేజం శ్రీచరణి అరంగేట్రం చేసింది. యస్తికా భాటియా తిరిగి జట్టులో చేరింది. ఈ మ్యాచ్‌లో షెఫాలీ వర్మ డకౌట్ కాగా.. స్మృతి మంధాన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. జెమీమాతో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపిస్తుంది.

# 7 ఏళ్ల తర్వాత భారత్ చెత్త రికార్డు..!

భారత టీ20 క్రికెట్ జట్టుకు ప్రస్తుతం ఏమాత్రం కలిసిరావడం లేదు. ఒకప్పుడు పొట్టి ఫార్మాట్‌లో తిరుగులేని శక్తులుగా వెలిగిన భారత ఆటగాళు .. ఇప్పుడు వరుస వైఫల్యాలతో అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నారు. బ్రిస్టల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసిన టీమిండియా.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను 0–3తో చేజార్చుకుంది. ఈ ఓటమితో భారత క్రికెట్ జట్టు ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2019 తర్వాత భారత్ వరుసగా రెండు ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లను కోల్పోవడం ఇదే తొలిసారి. ఐపీఎల్ 2026 ముగిసిన వెంటనే టీమిండియాకు ఏదీ కలిసిరావడం లేదు. ఇంగ్లాండ్ పర్యటనకు రాకముందు ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 0–2తో వైట్‌వాష్ అయింది. అప్పట్లోనే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న భారత జట్టు.. ఇంగ్లాండ్ సిరీస్‌లో పుంజుకుంటుందని భావించినా పరిస్థితి మరింత దిగజారింది. ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి మ్యాచ్ వర్షం వల్ల రద్దు కాగా.. ఆ తర్వాత జరిగిన రెండు, మూడు, నాలుగో టీ20 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి వరుస విజయాలు అందుకుంది. ఫలితంగా ఐర్లాండ్ తర్వాత ఇంగ్లాండ్ చేతిలోనూ భారత్ సిరీస్ ఓడిపోవాల్సి వచ్చింది.గతంలో 2019 సంవత్సరంలో భారత్ ఇలాగే వరుసగా రెండు టీ20 సిరీస్‌లను కోల్పోయింది. అప్పట్లో న్యూజిలాండ్ చేతిలో 1–2తో, ఆ తర్వాత ఆస్ట్రేలియా చేతిలో స్వదేశంలో 0–2తో భారత్ ఓడిపోయింది. మళ్లీ ఏడేళ్ల తర్వాత (2026లో) టీమిండియా అలాంటి ఘోరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. మెగా ఐసీసీ టోర్నీలు దగ్గరపడుతున్న వేళ, భారత జట్టు ఇలా ద్వైపాక్షిక సిరీస్‌లలో వరుసగా ఓడిపోవడం సెలెక్టర్లను, మేనేజ్‌మెంట్‌ను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇక ఈ సిరీస్‌లో భాగంగా జులై 11న అంటే శనివారం సౌథాంప్టన్ వేదికగా ఐదో టీ20 జరగనుంది. ఈ మ్యాచులోనైనా గెలిచి.. భారత్ పరువు నిలుపుకుంటుందో లేదో చూడాలి.



# వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది

## సూర్యవంశీ వైఫల్యంపై ధోనీ సంచలన వ్యాఖ్యలు

భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ, ప్రస్తుత సంచలన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఇద్దరూ బీహార్ రాష్ట్రానికి చెందినవారే. ఒకరు ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తే, మరొకరు 15 ఏళ్ల ప్రాయంలోనే ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో వైభవ్ వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న వేళ, అతని ఆటతీరుపై ధోనీ తొలిసారి స్పందించారు.రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఇంగ్లాండ్ పర్యటన పెద్దగా కలిసిరావడం లేదు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్, ఇక్కడి పిచ్‌లపై పరుగులు సాధించడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం 14 సగటుతో 42 పరుగులు మాత్రమే చేయగలిగాడు. శ్రీలంకలో జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో 200 పైగా స్ట్రైక్ రేట్‌తో, కేవలం 29 బంతుల్లో 94 పరుగులు చేసి రికార్డులు సృష్టించిన ఈ యువ ఆటగాడి ఫామ్ ఒక్కసారిగా పడిపోవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.క్రికెట్ ప్రపంచంలో వైభవ్ ప్రదర్శనపై చర్చ జరుగుతున్న వేళ, ధోనీ పుట్టినరోజు సందర్భంగా క్రీడా జర్నలిస్ట్ విమల్ కుమార్ ఆయనను కలిశారు. ఒకే రాష్ట్రానికి చెందిన వైభవ్‌ను ఎప్పుడైనా కలిశారా అని ప్రశ్నించగా ధోనీ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. తామిద్దరం అధికారికంగా ఎప్పుడూ కలుసుకోలేదని, కానీ ఒకసారి అనుకోకుండా ఒకరినొకరు దాటుకుంటూ వెళ్లామని, మాట్లాడుకునే అవకాశం రాలేదని ధోనీ స్పష్టం చేశారు. అయితే వైభవ్ ఆటపై స్పందిస్తూ.. "వైభవ్ సూర్యవంశీకి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉంది. ప్రపంచమంతా అతని ఆటను గమనిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో రాణించగల అద్భుతమైన నైపుణ్యం ఆ కుర్రాడిలో ఉంది" అంటూ ధోనీ కొనియాడారు. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్న యువ ఆటగాడికి ధోనీ ఇచ్చిన ఈ మద్దతు పెద్ద ఊరటనిస్తుందనడంలో సందేహం లేదు.భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపై అలవోకగా సిక్సర్లు బాదిన వైభవ్‌కు ఇంగ్లాండ్ పిచ్‌లపై ఉన్న అదనపు బౌన్స్ పెద్ద శాపంగా మారింది. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ల వేగాన్ని, పిచ్ నుంచి ఊహించని విధంగా వస్తున్న బౌన్స్‌ను ఎదుర్కోవడంలో వైభవ్ పొరపాట్లు చేస్తున్నాడు. షార్ట్ పిచ్ బంతులను సరిగ్గా అంచనా వేయలేక చెత్త షాట్లకు యత్నిస్తూ వికెట్ పారేసుకుంటున్నాడు. అయితే ఈ ఇబ్బంది కేవలం వైభవ్‌కు మాత్రమే కాదు, భారత సీనియర్ బ్యాటర్లను సైతం ఇంగ్లాండ్ బౌలర్లు ముప్పతిప్పలు పెడుతున్నారు. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనల్లో ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ మాత్రమే నాలుగు మ్యాచ్‌ల్లో 190 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. అభిషేక్ శర్మ వేగంగా ఆడుతున్నప్పటికీ పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడలేకపోతున్నాడు. ఇషాన్ కిషన్ 4 మ్యాచ్‌ల్లో కేవలం 16.5 సగటుతో 66 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఇప్పటికే భారత జట్టు సిరీస్‌ను కోల్పోయినప్పటికీ, జులై 11న సౌతాంప్టన్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ వైభవ్‌కు మరో అవకాశం ఇవ్వాలని భావిస్తోంది.

# ఫ్రాన్స్ సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు

## 2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించిన ఫ్రాన్స్



ఫిఫా వరల్డ్ కప్–2026 సీజన్‌లో ఫ్రాన్స్ జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ఫ్రాన్స్ జట్టు మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఉత్కంఠభరితంగా సాగిన నాకౌట్ పోరులో2–0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించింది. ఈ గెలుపుతో సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించాడు. ఈ ఘన విజయంతో ప్రపంచకప్ చరిత్రలో వరుసగా మూడోసారి (2018, 2022, 2026) సెమీఫైనల్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఫ్రాన్స్ మైదానంలో దూకుడును ప్రదర్శించింది. బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆటపై పట్టు సాధించింది. ఈ క్రమంలో గోల్ చేయడానికి 30వ నిమిషంలో ఫ్రాన్స్ ఆశించిన అవకాశం లభించింది. స్టార్ ప్లేయర్ ఎంబాపె మొరాకో డిఫెన్స్‌ను దాటుకుంటూ బాక్స్ లోపలికి దూసుకెళ్లగా, మొరాకో డిఫెండర్ నౌసైర్ మజ్రావోయి అతడిని కిందపడేశాడు. దీనితో రెఫరీ ఫ్రాన్స్‌కు పెనాల్టీని ప్రకటించారు. ఎంబాపె షాట్ కొట్టగా, మొరాకో గోల్‌కీపర్ యాసిన్ బోనో అద్భుతమైన డైవ్‌తో ఎంబాపె కొట్టిన బంతిని చాలా సులువుగా పట్టుకుని ఫ్రాన్స్ సంబరాలను అడ్డుకున్నాడు. ఫస్టాఫ్ ముగిసే సమయానికి ఇరు జట్ల స్కోరు 0–0తో సమంగా నిలిచాయి. సెకండాఫ్‌లో మొరాకో జట్టు వ్యూహాత్మకంగా పుంజుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఫ్రాన్స్ ఆ జట్టును నిలువరించింది. మ్యాచ్ 60వ నిమిషంలో ఫ్రాన్స్ స్టార్ ఆటగాడు ఎంబాపె, బాక్స్ పైభాగం నుంచి బంతిని నెట్ ఫార్ కార్నర్‌లోకి పంపాడు. గోల్‌కీపర్ బోనో ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 1–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత వేగంగా కదిలింది. మొరాకో జట్టు కోలుకునే లోపే ఉస్మాన్ డెంబెలే మ్యాచ్ మైలురాయిని మార్చేశాడు. డూయే అందించిన పాస్‌ను అందుకున్న డెంబెలే బంతిని నెట్ బాట పట్టించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2–0కు చేరింది. రెండు గోల్స్ వెనుకబడిన మొరాకో మ్యాచ్‌లోకి తిరిగి రావడానికి తమ స్టార్ ఆటగాళ్లు సోఫియాన్ రహిమి, సోఫియాన్ అమ్రబాత్, జకారియా ఎల్ ఊహాదీలను సబ్‌స్టిట్యూట్‌లుగా రంగంలోకి దించింది. కానీ, ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ చివరి పది నిమిషాల్లో మొరాకో గోల్ కోసం సర్వశక్తులూ ఒడ్డింది. చివరి నిమిషాల్లో ఫ్రాన్స్ తరఫున సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మాతెటా,బార్కోలా జోడి మూడో గోల్ కోసం గట్టి ప్రయత్నం చేసింది. కానీ, అది సాధ్యం కాలేదు. దీంతో 2–0తో ఫ్రాన్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో చేసిన గోల్‌తో కెప్టెన్ కిలియన్ ఎంబాపె అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో పలు మైలురాళ్లను అందుకున్నాడు. ఫ్రాన్స్ ఫుట్‌బాల్ చరిత్రలోనే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో నేరుగా 100 గోల్స్‌లో భాగస్వామ్యాన్ని పంచుకున్న మొదటి ఆటగాడిగా ఎంబాపె నిలిచాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఫ్రాన్స్ తరఫున అతను ఇప్పటివరకు వ్యక్తిగతంగా 64 గోల్స్ చేయడమే చేశాడు. అలాగే, 36 గోల్స్ అసిస్ట్‌లు అందించాడు. దీంతో 100 గోల్స్ మైలురాయిని అందుకున్నాడు. 2018, 2022, 2026 ఎడిషన్లన్నింటిలో కలిపి ఎంబాపె ప్రపంచకప్‌లో తన మొత్తం గోల్స్ సంఖ్యను 20కి పెంచుకున్నాడు. వరల్డ్ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన లియోనెల్ మెస్సీ (21 గోల్స్) ఆల్–టైమ్ రికార్డుకు ఎంబాపె కేవలం ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు. ప్రస్తుత 2026 ప్రపంచకప్‌లో ఎంబాపెకు ఇది 8వ గోల్. దీంతో మెస్సీతో కలిసి ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా 'గోల్డెన్ బూట్' రేసులో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో చివరి 15 నిమిషాలు మిగిలి ఉండగా ఎంబాపె స్థానంలో జీన్–ఫిలిప్ మాతెటా సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చాడు. దీనితో ఎంబాపె గాయపడ్డాడనే వార్తలు గుప్పుమన్నాయి. మ్యాచ్ అనంతరం దీనిపై ఎంబాపె క్లారిటీ ఇచ్చాడు. అది చాలా చిన్న యాంకెల్ గాయం మాత్రమేనని, నేను పూర్తిగా బాగున్నానని చెప్పాడు. ఆ సమయంలో మ్యాచ్‌ను విజయవంతంగా ముగించడానికి నాకంటే మాతెటా అయితేనే బాగా సరిపోతాడని భావించి వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం అదని చెప్పుకొచ్చాడు. తన ఫిట్‌నెస్ గురించి కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు.

# ఈ-20 ఇంధనం... భవిష్యత్ భారతానికి బలమా?



## ఈ-20పై చర్చలు... ప్రభుత్వ ధీమా, ప్రజల్లో సందేహాలు




భారతదేశ ఇంధన రంగంలో మరో కీలక మార్పుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపి విక్రయించే ఈ-20 (జు20) ఇంధనాన్ని దేశవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తోంది. విదేశీ చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, రైతులకు అదనపు ఆదాయం కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం ఈ నిర్ణయం ప్రధాన లక్ష్యాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అయితే మరోవైపు వాహన యజమానుల్లో పలు సందేహాలు వ్యక్తమవుతుండగా, నిపుణులు కూడా కొన్ని జాగ్రత్తలను సూచిస్తున్నారు.

### ఈ-20 పెట్రోల్ అంటే ఏమిటి?

ఈ-20 అంటే 80 శాతం పెట్రోల్‌కు 20 శాతం ఇథనాల్‌ను కలిపిన ఇంధనం. ఇథనాల్‌ను ప్రధానంగా చెరకు, మొక్కజొన్న, ధాన్యాలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల నుంచి తయారు చేస్తారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించి, పునరుత్పాదక ఇంధనాల వినియోగాన్ని పెంచడమే దీని ప్రధాన ఉద్దేశం.




### ప్రభుత్వం చెబుతున్న ప్రయోజనాలు

కేంద్ర ప్రభుత్వం ప్రకారం ఈ-20 అమలుతో విదేశీ చమురు దిగుమతుల వ్యయం తగ్గే అవకాశం ఉంది. చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు డిమాండ్ పెరగడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ఇథనాల్ పరిశ్రమల అభివృద్ధి, గ్రామీణ ఉపాధి పెరుగుదల, దేశ ఇంధన భద్రత బలోపేతానికి ఇది దోహదపడుతుందని పేర్కొంటోంది. సరైన ప్రమాణాలతో వినియోగిస్తే కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కూడా ఈ విధానం కొంత మేర ఉపయోగపడుతుందని ప్రభుత్వం, పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి.

### వాహనాలకు నష్టం కలుగుతుందా?

ప్రస్తుతం ఎక్కువగా చర్చ జరుగుతున్న అంశం ఇదే. 2023 తర్వాత తయారైన అనేక ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఈ-20 ఇంధనానికి అనుకూలంగా తయారు చేస్తున్నట్లు వాహన తయారీ సంస్థలు పేర్కొంటున్నాయి. అలాంటి వాహనాల్లో సాధారణంగా పెద్ద సమస్యలు ఉండవని చెబుతున్నాయి. అయితే 2023కు ముందు తయారైన కొన్ని వాహనాల విషయంలో మాత్రం ఆయా తయారీ సంస్థల మార్గదర్శకాలను పరిశీలించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని పాత వాహనాల్లోని రబ్బరు భాగాలు, ఇంధన పైపులు, సీల్స్, ఫ్యూయల్ పంపులపై దీర్ఘకాలంలో ప్రభావం ఉండే అవకాశం ఉందని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

అలాగే ఇథనాల్ శక్తి విలువ పెట్రోల్ కంటే కొద్దిగా తక్కువగా ఉండటంతో కొన్ని వాహనాల్లో స్వల్పంగా మైలేజ్ తగ్గే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే ఇది ప్రతి వాహనంలో ఒకేలా ఉండదని కూడా స్పష్టం చేస్తున్నారు.

### ప్రపంచ దేశాల్లో పరిస్థితి

ఇథనాల్ మిశ్రమ ఇంధనాలను భారత్ మాత్రమే ఉపయోగించడం లేదు. అమెరికాలో ప్రధానంగా జు10, కొన్ని ప్రాంతాల్లో జు15, ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలకు జు85 కూడా అందుబాటులో ఉంది. బ్రెజిల్‌లో ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో ఇథనాల్ ఆధారిత ఇంధన వినియోగం కొనసాగుతోంది. థాయ్‌లాండ్, కెనడా తదితర దేశాల్లో కూడా ఇథనాల్ మిశ్రమ ఇంధనాలు వినియోగంలో ఉన్నాయి. అయితే ప్రతి దేశం తన వాహన సాంకేతికత, వాతావరణ పరిస్థితులు, ఇంధన విధానాలకు అనుగుణంగానే ఈ విధానాన్ని అమలు చేస్తోంది.

### రైతులకు నిజంగానే లాభమా?

ఈ-20 విధానం వెనుక రైతుల ఆదాయాన్ని పెంచాలనే లక్ష్యం కూడా ఉంది. ఇథనాల్ తయారీకి అవసరమైన పంటలకు కొత్త మార్కెట్ లభించడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. అయితే వ్యవసాయ నిపుణులు కొన్ని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఇథనాల్ కోసం ఒకే రకమైన పంటల సాగు పెరిగితే ఆహార భద్రతపై ప్రభావం ఉంటుందా? నీటి వినియోగం అధికంగా ఉండే చెరకు సాగు మరింత పెరిగితే భూగర్భ జలాల పరిస్థితి ఎలా ఉంటుంది? చిన్న రైతులకు కూడా సమాన ప్రయోజనం అందుతుందా? వంటి అంశాలపై దీర్ఘకాలిక విధానాలు అవసరమని సూచిస్తున్నారు.

### వినియోగదారుల సందేహాలు

- ప్రజల్లో ప్రధానంగా ఈ ప్రశ్నలు వినిపిస్తున్నాయి.
- పాత వాహనాలకు ఇది సురక్షితమేనా?
- మైలేజ్ తగ్గుతుందా?
- మరమ్మతుల ఖర్చు పెరుగుతుందా?
- అన్ని పెట్రోల్ బంకుల్లో ఒకే నాణ్యత ఉంటుందా?

ఈ సందేహాలపై ప్రభుత్వం, చమురు సంస్థలు, వాహన తయారీ సంస్థలు మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

### సమతుల్య దృక్పథమే అవసరం

ఈ-20 విధానం దేశ ఇంధన స్వావలంబన, రైతుల ఆదాయ పెంపు, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే సామర్థ్యం కలిగి ఉంది. అయితే దీని విజయానికి శాస్త్రీయ అధ్యయనాలు, పారదర్శక సమాచారం, వాహన తయారీ సంస్థల స్పష్టమైన మార్గదర్శకాలు, ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం. ఈ-20ను కేవలం ఇంధన మార్పుగా కాకుండా వ్యవసాయం, పరిశ్రమ, పర్యావరణం, వినియోగదారుల ప్రయోజనాల సమన్వయంగా చూడాలి. ప్రజల సందేహాలకు శాస్త్రీయ ఆధారాలతో సమాధానాలు ఇస్తూ ముందుకు సాగితేనే ఈ విధానం దీర్ఘకాలంలో విజయవంతమవుతుంది.

### “ఈ-20పై భయాలు కాదు... అవగాహన అవసరం”

ఈ-20 ఇంధనం విషయంలో ప్రజల్లో ఉన్న సందేహాలు సహజమే. అయితే అన్ని వాహనాలకు ఒకే విధంగా సమస్యలు వస్తాయని చెప్పడం సరైంది కాదు. 2023 తర్వాత తయారైన అనేక వాహనాలు ఈ-20కు అనుకూలంగా ఉన్నాయి. పాత వాహనాల యజమానులు మాత్రం తమ వాహన తయారీ సంస్థ సూచనలను తప్పనిసరిగా పరిశీలించాలి. ఇథనాల్ కారణంగా కాలుష్య ఉద్గారాలు తగ్గే అవకాశం ఉంది. అయితే కొన్ని వాహనాల్లో స్వల్పంగా మైలేజ్ తగ్గవచ్చు. నాణ్యమైన ఇంధన సరఫరా, తయారీ సంస్థల స్పష్టమైన మార్గదర్శకాలు, ప్రజల్లో అవగాహన పెంపు ఈ-20 విజయానికి కీలకం.




## అపోహలు - వాస్తవాలు

అపోహ: ఈ-20 పోస్తే ఇంజిన్ వెంటనే పాడవుతుంది.

వాస్తవం: ఇది నిజం కాదు. ఈ-20కు అనుకూలంగా రూపొందించిన వాహనాల్లో సాధారణంగా ఇలాంటి సమస్య ఉండదు.

అపోహ: ఈ-20తో వాహనం నడవదు.

వాస్తవం: చాలా వాహనాలు ఈ-20తో నడుస్తాయి. కొన్ని పాత మోడళ్లలో మాత్రమే స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది.

అపోహ: మైలేజ్ సగానికి పడిపోతుంది.

వాస్తవం: సాధారణంగా అంత పెద్ద తగ్గుదల ఉండదు. కొన్ని వాహనాల్లో స్వల్ప తగ్గుదల మాత్రమే ఉండవచ్చు.

అపోహ: రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదు.

వాస్తవం: ఇథనాల్ తయారీకి అవసరమైన పంటలకు డిమాండ్ పెరగడం వల్ల రైతులకు అదనపు మార్కెట్ లభించే అవకాశం ఉంది.

అపోహ: భారత్ మాత్రమే ఈ-20ను ఉపయోగిస్తోంది.

వాస్తవం: అమెరికా, బ్రెజిల్, థాయ్‌లాండ్, కెనడా తదితర దేశాల్లో కూడా ఇథనాల్ మిశ్రమ ఇంధనాలు వినియోగంలో ఉన్నాయి.

అపోహ: ఈ-20 వల్ల కాలుష్యం పెరుగుతుంది.

వాస్తవం: సరైన ప్రమాణాలతో వినియోగిస్తే కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో ఇది కొంత మేర దోహదపడుతుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి.

### చివరగా...

“ఈ-20 పెట్రోల్ విజయాన్ని నిర్ణయించేది కేవలం ఇంధనం కాదు... ప్రజల విశ్వాసం, శాస్త్రీయ ఆధారాలు, ప్రభుత్వ పారదర్శకత. అభివృద్ధి ప్రజల నమ్మకంతోనే సార్థకమవుతుంది.”

- ఎస్.వి. రమణాచారి
సీనియర్ జర్నలిస్ట్

# భూముల సర్వే, రీ-సర్వే వేగవంతం చేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, జనతా న్యూస్: జిల్లాలో భూముల సర్వే, రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సాదా బైనామా--భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు వేగంగా సేవలు అందించాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్డీవోలు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భూముల సర్వే, రీ-సర్వే, భూభారతి--సాదా బైనామా దరఖాస్తులు, ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. జిల్లాలో 70 గ్రామాల్లో సర్వే చేపట్టనున్నట్లు, ఇప్పటికే ఏడు గ్రామాల్లో పనులు ప్రారంభమైనట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 94,637 ఎకరాల భూముల సర్వేను పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని, మిగిలిన గ్రామాల్లో ప్రత్యేక బృందాలతో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేసి, బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయాలని సూచించారు. ప్రతి 10 మంది బీఎల్వోలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# శాంతిభద్రతలకు సీసీ కెమెరాల నిఘా కీలకం: సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, జనతా న్యూస్: శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఖాసీంపేట, పరువెల్ల, గునుకుల కొండాపూర్ గ్రామాల్లో మొత్తం 21 నూతన సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఖాసీంపేటలో గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించి, విద్యార్థులు, గ్రామస్థులతో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో మరో 700 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని తెలిపారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్, మత్తు పదార్థాల బారిన యువత పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత క్రీడలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని సకాలంలో ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం 'రహవీర్' పథకం కింద రూ.25 వేల నగదు బహుమతి అందిస్తుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులకు సీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, సీఐ బొల్లం రమేష్, ఎస్సై ఆవుల నరేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి: కలెక్టర్ హైమావతి




సిద్ధిపేట, జనతా న్యూస్: జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీతో పాటు డిజిటలైజేషన్‌ను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సూపర్‌వైజర్లకు సూచించారు. పనితీరు తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, అదనపు సిబ్బందితో ఎన్యూమరేషన్ ఫారాల నింపడం, డిజిటలైజేషన్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ విధులకు అన్ని శాఖల అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, వాలంటీర్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బందిని వినియోగించుకుని లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని 100 శాతం పూర్తి చేయడంతో పాటు, బీఎల్వోల మొబైల్‌లలో పెండింగ్‌లో ఉన్న కాల్స్‌ను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో డీపీఓ రవీందర్, ఏఓ రాజ్‌కుమార్, జిల్లా మహిళా సంక్షేమ అధికారి శారద, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూలై 24లోగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి చేయాలి: డా. పవన్ కుమార్ శర్మ



కరీంనగర్, జనతా న్యూస్: ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను జూలై 24లోగా వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, కరీంనగర్ నుంచి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హుజురాబాద్ ఆర్డీవో జలకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం ఫారాల డిజిటలైజేషన్ మాత్రమే పూర్తైందని, మిగిలిన రోజుల్లో ప్రతిరోజూ కనీసం 8 శాతం చొప్పున పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రోజు ఐదుగురు బీఎల్వోలకు ఫోన్ చేసి పురోగతిని తెలుసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఇంకా డిజిటలైజేషన్ ప్రారంభించని బీఎల్వోలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట వాలంటీర్ల సహకారం వినియోగించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 99.6 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటివరకు 21.94 శాతం డిజిటలైజేషన్ పూర్తైందన్నారు. తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లాలో ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని, వెనుకబడిన బీఎల్వోల పనితీరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## జూలై 24లోగా ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి: కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్, జనతా న్యూస్: ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్, ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కళాభారతి వేదికలో బీఎల్వో సూపర్‌వైజర్లు, మానిటరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. అనంతరం కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణ ప్రాంత అధికారులతో కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జూలై 24 వరకు మాత్రమే గడువు ఉన్నందున అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచిం చారు. బీఎల్వోలకు నగరపాలక సంస్థ శానిటేషన్, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల సిబ్బందిని సహాయక సిబ్బందిగా నియమించినట్లు తెలిపారు. వీరి సహకారంతో ప్రక్రియను జూలై 20లోపే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి బీఎల్వో రోజుకు 200కు పైగా ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి, ఓటర్ల వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. శాశ్వతంగా నివాసం మారిన ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించి, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ రాజ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




# అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల్లో 'విభావరీ' సాంస్కృతిక వేడుకలు




కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్‌లోని శుభం గార్డెన్స్‌లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో 'విభావరీ' పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అన్నారు. 2025--26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా సత్కరించి అభినందించారు. ప్రతి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను నిరంతరం పునశ్చరణ చేసుకుంటే ఏ పోటీ పరీక్షనైనా విజయవంతంగా ఎదుర్కొనగలరని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల, జనతా న్యూస్: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం దరూర్ క్యాంపులోని ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఈవీఎం గోదామును తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. గోదాములో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పటిష్ట భద్రత కల్పించడంతో పాటు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలి: కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్, జనతా న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వన మహోత్సవంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శుక్రవారం అలుగునూరులోని నగరపాలక సంస్థ ఎల్ఎండీ నర్సరీతో పాటు అటవీ శాఖ నర్సరీలను సందర్శించిన ఆయన, పూలు, పండ్లు, ఔషధ, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్‌కు అనువైన మొక్కలను పరిశీలించారు. నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వన మహోత్సవానికి అవసరమైన నాణ్యమైన మొక్కలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరవ్యాప్తంగా పర్యావరణానికి మేలు చేసే మొక్కలను విస్తృతంగా నాటేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ శాఖ, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బ్లాక్ ప్లాంటేషన్‌కు అనువైన స్థలాలను గుర్తించి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈఈ లచ్చిరెడ్డి, డీఈ శ్రీనివాస్, అటవీ శాఖ అధికారి షౌకత్ హుస్సేన్, ఏఈ నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగును విస్తరించాలి: మంత్రులు పొన్నం, వివేక్



హుస్నాబాద్, జనతా న్యూస్: హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రైతు సంపత్‌ను సన్మానించిన మంత్రులు, జిల్లాలో 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 14 వేల ఎకరాల్లో సాగు జరుగుతోందన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ఆయిల్ పామ్, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ, రైతు భరోసా అందిస్తోందని తెలిపారు.

## హుస్నాబాద్‌లో రూ.45.15 కోట్లతో ఏటీసీ నిర్మాణానికి భూమిపూజ

హుస్నాబాద్, జనతా న్యూస్: హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో రూ.45.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఏర్పడనున్న ఈ కేంద్రంలో రోబోటిక్స్, త్రిమితీయ ముద్రణ, విద్యుత్ వాహనాలు, పారిశ్రామిక స్వయంచాలక వ్యవస్థలు తదితర ఆధునిక సాంకేతిక కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు. శిక్షణార్థులకు నెలకు రూ.2,000 స్టైపెండ్ కూడా అందించనున్నట్లు మంత్రులు తెలిపారు.

## టామ్‌కామ్ ఉద్యోగ మేళాలో 1,500 మంది నమోదు

హుస్నాబాద్, జనతా న్యూస్: టామ్‌కామ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లో నిర్వహించిన విదేశీ ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. సుమారు 1,500 మంది నిరుద్యోగ యువత నమోదు చేసుకోగా, ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి నియామక పత్రాలు అందజేశారు. టామ్‌కామ్ ద్వారా దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, యువత నైపుణ్య శిక్షణ పొంది అవకాశాలను వినియోగించుకోవాలని మంత్రులు పిలుపునిచ్చారు.

## శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల భవనాలకు శంకుస్థాపన

హుస్నాబాద్, జనతా న్యూస్: హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామంలో శాతవాహన విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఏడాదిలోపు భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వసతి గృహాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఈ కళాశాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.





# విధి వేళలు పాటించని వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు: కలెక్టర్ హైమావతి



సిద్ధిపేట, జనతా న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధి వేళలను పాటించని వైద్యులు, ఇతర సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. శుక్రవారం కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఉదయం 9:58 గంటల సమయంలో అటెండర్ మినహా వైద్యాధికారి నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ఎవరూ విధులకు హాజరు కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమయపాలన పాటించని సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రభుత్వం గ్రామీణ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించిందని, వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు.

# గ్రామసభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



జగిత్యాల, జనతా న్యూస్: భూ సర్వే--రీ సర్వే ప్రక్రియను గ్రామసభల ద్వారా వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి--రీ సర్వే గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ సర్వే--రీ సర్వే కార్యక్రమంపై రైతులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సర్వే అండ్ బౌండరీ చట్టం--1923 నిబంధనలు, భూముల రీ-సర్వే విధానం, సర్వే నిర్వహణ ప్రక్రియపై రైతులకు వివరించారు. రీ-సర్వే పనుల్లో ప్రజలు సహకరించి భూ వివరాల నమోదులో పారదర్శకతకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతల శాఖ ఏడీ కిషన్ ప్రసాద్, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీసు అధికారులకు 4 రోజుల సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ విజయవంతం



తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి షికా గోయల్, IPS గారి ఆదేశాల మేరకు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం, IPS గారి ఆధ్వర్యంలో, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్లు మరియు ఇతర పోలీసు సిబ్బందికి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, కరీంనగర్ ఆధ్వర్యంలో 4 రోజుల Cyber Crime Capacity Building Training Programme విజయవంతంగా నిర్వహించబడిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీ కోత్వాల్ రమేష్ తెలిపారు. ఈ శిక్షణలో ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణులు, సైబర్ నేరాల దర్యాప్తు విధానాలు, సైబర్ చట్టాలు, సాంకేతిక అంశాలు, బాధితులకు సత్వర సేవలు అందించే విధానాలు మరియు సైబర్ నేరాలపై అవగాహన వంటి అంశాలపై పోలీసు అధికారులకు సమగ్ర శిక్షణ అందించారు. శిక్షణ ప్రారంభానికి ముందు Pre-Test, శిక్షణ అనంతరం Post-Test నిర్వహించి పాల్గొన్న అధికారుల అవగాహనను అంచనా వేయడంతో పాటు వారి నుంచి ఫీడ్‌బ్యాక్ కూడా సేకరించారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు సైబర్ నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై విలువైన అవగాహన పొందామని, ఇటువంటి శిక్షణలు విధి నిర్వహణలో ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం, IPS మాట్లాడుతూ, ప్రస్తుతం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, గిఫ్ట్ స్కామ్‌లు, APK ఫైల్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు మరియు ఇతర సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. అలాగే బ్యాంకు ఖాతాలకు సంబంధించిన మోసాలు జరిగిన వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు పోలీసు అధికారుల దర్యాప్తు సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, కరీంనగర్ అధికారులు తెలిపారు. ఈ 4 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, పోలీసు అధికారులకు నాణ్యమైన శిక్షణ అందించిన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, కరీంనగర్ సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం, IPS ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది చూపిన కృషి, సమన్వయం, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల, జనతా న్యూస్: మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే దేశ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మిషన్ పరివర్తన్ -- పవర్‌మిస్ (మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక కార్యక్రమం) ఆధ్వర్యంలో నిర్వహించిన “నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్‌కు గుర్తింపు” కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత ఆరోగ్యవంతంగా, బాధ్యతాయుతంగా ఎదిగితేనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారమవుతుందని అన్నారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధిపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి విద్యాసంస్థను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి యువతను సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల వ్యక్తితో పాటు కుటుంబం, సమాజం కూడా నష్టపోతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లు ప్రదర్శించగా, విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కనీస అభ్యాస నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల, జనతా న్యూస్: విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థిలో చదవడం, రాయడం, గణితంలో కనీస అభ్యాస సామర్థ్యాలు పెంపొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్‌లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో అభ్యాస నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలకు నెలవారీ లక్ష్యాలు నిర్దేశించి పురోగతిని సమీక్షిస్తామని, ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామని చెప్పారు. వెనుకబడిన పాఠశాలల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా రాష్ట్ర స్థాయిలో పీజీఐలో ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని, అయితే మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సింగిల్ టీచర్ పాఠశాలలు, మల్టీగ్రేడ్ తరగతులు, తక్కువ హాజరు, రెమెడియల్ బోధన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. బేస్‌లైన్, మిడ్‌లైన్, ఎండ్‌లైన్ అంచనాల ఆధారంగా విద్యార్థుల పురోగతిని పరిశీలించి, వెనుకబడిన వారికి ప్రత్యేక బోధన అందించాలని తెలిపారు. భావనాత్మక, సృజనాత్మక, కార్యకలాపాల ఆధారిత బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని, పాఠశాల సముదాయాలను అకాడమిక్ లెర్నింగ్ కమ్యూనిటీలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. 100 శాతం లక్ష్యాలు సాధించిన పాఠశాలలను స్వయంగా సందర్శించి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి కె. రాము, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్పీలు అభయ్ రాజ్, విజయ్, జయంత్, ప్రవీణ్, మహేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com